


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 4 జనవరి 2026






## దరఖాస్తులో కత్తులు దూసిన కోళ్లు

### లక్షల్లో చేతులు మారుతోన్న నగదు..!?

**చిట్టమూరు, మేజర్‌న్యూస్** చిట్టమూరు మండలం దరఖాస్తులో సంక్రాంతికి ముందే పందెం కోళ్ళు కత్తులు దూశాయి. లక్షల్లో నగదు చేతులు మారుతోందన్న ఆరోపణలూ వెల్ళువెత్తాయి. పట్టించుకోవాల్సిన వారికి మామూళ్లు ముట్టడంతో అంతా సైలెంట్ గా సాగిపోతోందన్న విమర్శలూ ఉన్నాయి.అధికారమే అండగా సంక్రాంతికి ముందే కోడి పందాలు మండలంలోని దరఖాస్తులో గత మూడు రోజుల నుండి ప్రారంభమై పందెం కోళ్ళు కత్తులు దూసి లక్షల్లో చేతులు మారుతున్నాయని మిగతా 2లో..



### అధికారం అంటే హోదా కాదు..

## అండగా నిలబడటం..



ఎమ్మెల్యే 'బొజ్జల' మార్గదర్శకత్వం.

'రావిళ్ళ' అంకితభావం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్** రాజకీయ యవనికపై ఎందరో వస్తుంటారు.. పోతుంటారు. కానీ, కొందరు మాత్రమే తమ ముద్రను ప్రజల గుండెల్లో శాశ్వతంగా వేసుకుంటారు. పదవి రాగానే ఆకాశంలో విహరించకుండా, నేల విడవని సాములా ప్రజా సమస్యల సుడిగుండంలోకి వెళ్లి వారికి అభయమిచ్చే నాయకులు అరుదుగా ఉంటారు. అటువంటి అరుదైన కోవకు చెందిన నాయకుడే తొట్టంబేడు తెలుగుదేశం మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు. శ్రీకాళహస్తి నియోజకవర్గ వైతాళికుడు, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా మునిరాజా నాయుడు సాగిస్తున్న ప్రస్థానం నేడు మండలంలో నూతన ఉత్తేజాన్ని నింపుతోంది.కష్టాల నుంచి పుట్టిన నాయకత్వం.. మిగతా 5లో..





- ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ
- రైతుకి తన ఆస్తిపై తనకు హక్కు కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి మీ హక్కు రాజముద్రతతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు జారీ.. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని
- పట్టాదారు పాస్ పుస్తకాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు: ఇంచార్జి జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ ఎన్. మౌర్య, డిఆర్ఓ నరసింహులు

### పండుగ వాతావరణంలో..

## మీ భూమి.. మీ హక్కు..

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులకు సంపూర్ణ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకములను పంపిణీ చేయడం జరిగిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తెలిపారు. చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామంలో వున్న రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ కార్యక్రమంను స్థానిక చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్ మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్ తో కలసి "మీ భూమి మీ హక్కు" పట్టాదారు పాసు పుస్తకముల కార్యక్రమంను శనివారం సాయంత్రం నిర్వహించారు.చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో భూ సంబంధిత సమస్యల వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా "మీ భూమి మీ హక్కు" కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. చంద్రగిరి మండలంలోని నరసింగాపురం గ్రామంలో రీ సర్వే పూర్తి చేసిన 113 మందికి రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు మిగతా 5లో..

2 లో



చిత్తూరు జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీగా ఎం. దేవదాస్

**బాధ్యతల స్వీకరణ**

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరునికి విశేష పూజలు





శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా పలు రకాలు అభిషేకాలు

8 లో..



8 లో

టిటిడి ఆధ్వర్యంలో కొండగట్టులో

**అభివృద్ధి పనులు**

టిటిడి ఛైర్మన్ బీఆర్.నాయుడు

## దరఖాస్తులో కత్తులు దూసిన కోళ్లు

### లక్షల్లో చేతులు మారుతోన్న నగదు..!?

మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశమైంది.ఏటా సంక్రాంతికి పది రోజులు ముందునుంచే దరఖాస్తు కేంద్రంగా యదేచ్ఛగా కోడి పందాలు జరిగే ఆనవాయితీలో భాగంగా అధికారులు,అధికార పార్టీ నేతల అండతో విచ్చలవిడిగా కోడిపందాలు జోరందుకున్నాయన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.గత మూడు రోజులుగా కోడిపందాలు నిర్వహణకు విశాలమైన ప్రత్యేక మైదానాలను ఏర్పాటు చేశారు.ఎటువంటి దాడులకు జూదరులు భయపడాల్సిన పని లేదంటూ ప్రచారం నిర్వహించి భరోసా ఇవ్వడంతో దరఖాస్తు పరిసర ప్రాంతాల్లో కోడిపందాలకు జూదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి లక్షల్లో పందాలు కాస్తున్నట్లు సమాచారం.పోలీసులకు సమాచారం ఉన్నా పట్టించుకోవడంలేదని విమర్శలున్నాయి.

## మాజీ మంత్రి రోజాకు మతి భ్రమించినట్లుంది




**నగరి మేజర్ న్యూస్** దందాలు, అరాచకాలు, భూ కబ్జాలకి అడ్డుకట్టు వేసాం. అక్రమ ఇసుక గ్రావెల్ మట్టి అడుకుంటు...కేసులు పెట్టిస్తున్నాం.. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్నగరి నియోజకవర్గంలో అక్రమ ఇసుక, గ్రావెల్, మట్టి, బియ్యం అడ్డుకుంటు...కేసులు పెటిస్తుంటే... ఆమేదో పట్టుకున్నట్లు డ్రామా చేస్తావుంది మాజీ మంత్రి ఆర్కే రోజా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఏపీ వైసీపీ మాజీ మంత్రి ఆర్కే రోజా ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బియ్యం, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నామని, అయితే మాజీ మంత్రి రోజా దానినే చూపిస్తూ తాను ఏదో సాధించినట్లు సంబరపడిపోతున్నదని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎక్కడ లేని విధంగా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు లేకుండా పాలన సాగిస్తున్నట్లు గుర్తు చేశారు.మాజీ మంత్రి రోజాకు మతి భ్రమించి ఏదోదో మాట్లాడుతున్నారని, ఆమె మాటలకు ఒక హద్దు అంటూ లేకుండా పోయిందని ఆరోపించారు. అనంతరం నగరి పార్టీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు పంపిణీ చేశారు.

## ఎస్ టి యు డైరీ ఆవిష్కరణ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా నేతలు ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్, డైరీలను రూరల్ మండల విద్య శాఖ అధికారులు పద్మజ, శంకరయ్య శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునిరత్నం, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంఈఓలు మండల ఉపాధ్యాయులకు సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలలో కనీస సామర్థ్యాలను పెంచే విధంగా, 75 డేస్, పదవ తరగతి 100 రోజులు యాక్షన్ ప్లాన్ విజయవంతం చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణమ నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు వాసు, మండల అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు మునిరత్నం, సుబ్రహ్మణ్యం, మునిశేఖర్, మండల గౌరవ అధ్యక్షులు రమణారెడ్డి, డివిజనల్ కన్వీనర్ బిక్కా మురళి, రాష్ట్ర కౌన్సిలర్ రామాంజనేయులు, జిల్లా అసోసిటివ్ మురళీకృష్ణ, రాజు రామచంద్ర, మధుసూదన్ రాజు, కృష్ణమూర్తి జగన్మోహన్ రెడ్డి, సురేఖ, నీలావతి, రమేష్ నాయక్, మనోహర్, దిలీప్ కుమార్, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పద్మావతి మహిళా వర్సిటీ సీతమ్మ నగర్ లో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి శనివారం బీసీ విద్యార్థి విభాగం సంఘ నాయకులు ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.భాస్కర్ యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలు వేసి గల నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను బీసీ సంఘ నేతలు, బీసీ విద్యార్థి సంఘాల నేతలు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు, మహిళా వర్సిటీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శ్రీ చెంగాళ్ళమ్మను దర్శించుకున్న యంపి వేమురెడ్డి దంపతులు

### నిత్య అన్న దాన ప్రసాదాలకు 6 లక్షల రూ. విరాళం..



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ. చెంగాళ్ళమ్మ పరమేళరిని దర్శించుకునేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేము రెడ్డి ప్రభాకర్ రెడ్డి, సతీమణి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత రెడ్డి, వీరితో పాటుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, ల అమ్మవారిని దర్శించు కునేందుకు శనివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ సహాయ కమీషనర్ ప్రసన్న లక్ష్మి, మర్యాదుతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం వేద పండితులచే శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వచనం చేయట జరిగింది అనంతరం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన చండి యాగంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆలయం లో జరిగే నిత్య అన్న దానానికి నేము రెడ్డి కుటుంబం 6,00,000 రూ. చెక్కును కమీషనర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏ యంసి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల భారం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** అప్పుల భారంతో తీవ్ర మనస్తాపానికి గురైన భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్యకు శనివారం పాల్పడ్డాడు. తూర్పు పీఎస్ ఎస్ఐ స్వాతి తెలిపిన వివరాల ప్రకారం.. మదనపల్లెకు చెందిన అమీరు (38) ప్రస్తుతం తిరుపతి కొర్లగుంటలో ఉంటూ పీయూపీ పనులు చేసేవాడు. ఇరవై ఏళ్లుగా వృత్తిలో ఉన్నప్పటికీ ఆర్థికంగా ఎదగలేక, చేసిన అప్పులు తీర్చలేక ఒత్తిడికి లోనయ్యాడు.తీవ్ర మనస్తాపానికి గురైనాడు, దీంతో ఏడాది క్రితం కూడా ఆత్మహత్యాయత్నం చేశాడు సభ్యులు తెలిపారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దొంగతనాల కేసులు తండ్రి కుమారుడు అరెస్ట్




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** దొంగతనాల కేసులు తండ్రి కుమారుడు అరెస్ట్ చేశారు తిరుపతి పోలీసులు , ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలతో మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పడి దొంగలను పట్టుకున్నారు. తిరుపతి నారాయణపురం ప్రాంతంలో రాత్రివేళ దొంగతనాలకు పాల్పడుతున్న తండ్రి- కుమారులను తిరుపతి సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను పెరుమాళ్ కృష్ణ (54), సంతోశ్ కుమార్ (26)గా గుర్తించారు. వారి నుంచి రూ.18.30 లక్షల విలువైన 162 గ్రా. బంగారం, 1136 గ్రా. వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

## పి.బి. ఆర్ జోన్ యజమానిపై గుర్తుతెలియని యువకుడు కత్తితో దాడి

**పలమనేరు మేజర్ న్యూస్** పి.బి.ఆర్ జోన్ యజమాని పై గుర్తుతెలియని యువకుడు కత్తితో దాడి చేసిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పలమనేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా... పలమనేర్ పట్టణంలో పి.బి.ఆర్ జోన్ యజమాని షాపు వద్ద గలాటపడి వెళ్ళిపోతున్న సమయంలో అతనిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో భవంత్, సుధీర్, సునీల్ వీరి ముగ్గురిపై ఆ గుర్తు తెలియని వ్యక్తి గంటా వూరు వద్ద కత్తితో దాడి చేయడం జరిగింది. వీరి ముగ్గురిని పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించిన్నారు. వారికి డాక్టర్లు చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎం సి ఆసుపత్రికి తరలించారు. ఎస్సై లోకేష్ రెడ్డి పట్టణంలో ఉన్న సీసీటీవీ పుట్టేజులను పరిశీలిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో ఎవరనేది తేలవలసి ఉన్నది.





## భూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

### కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి.ఏం.రాజు

**గుడిపల్లి మేజర్ న్యూస్మం:** మండలంలోని గోకర్లపల్లి రెవెన్యూ గ్రామం లో శనివారం నాడు భూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు పాల్గొని రైతులకు ప్రభుత్వ రాజముద్ర ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం గత ప్రభుత్వం ముద్రించిన జగన్ ఫోటో తీసేసి ప్రభుత్వ రాజముద్ర ముద్రించి ఇస్తూ లాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేసి మరొక్కసారి రైతు పక్ష పాతి అని నిరూపించుకున్నరాని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రైతులందరూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మహిళ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రబాయి పూలే అని అన్నారు. ఆమెను ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంది బోధనా సిబ్బందికి పదోన్నతులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ కెరియర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం ద్వారా 23 మంది పర్మెంటు బోధన సిబ్బందికి పదోన్నతులు లభించాయి. ఇటీవల నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో సిబ్బంది పదోన్నతులపై ఆమోదం తెలిపారు. ఈ మేరకు పదోన్నత లభించిన



సిబ్బందికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదోన్నతులు స్టేజ్ 1 నుంచి స్టేజ్ 2, స్టేజ్ 2 నుంచి స్టేజ్ 3, స్టేజ్ 3 నుంచి స్టేజ్4, స్టేజ్ 4 నుంచి స్టేజ్ 5 వరకు వర్తిస్తాయి. యూజీసీ నిబంధనలు విశ్వవిద్యాలయ నియమావళి ప్రకారం, బోధన, పరిశోధన విద్యా సేవలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన బోధనా సిబ్బందికి పదోన్నతులు కల్పించినట్లు విసి ఉమ తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతుల పొందిన బోధనా సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. నాణ్యమైన బోధన పరిశోధన ద్వారా మహిళా విద్యాభివృద్ధికి వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయ విద్యా, పరిశోధనా రంగాల అభివృద్ధికి మరింత తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పదోన్నతులు పొందిన బోధనా సిబ్బంది సిఎఎస్ అమలులో విశేష కృషి చేసిన విసి రిజిస్ట్రార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో క్యాంపస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఏపీ మాజీ సీఎస్ మోహన్ కందా నేతృత్వంలో వారధి ఇండియా పౌండేషన్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడ కేంద్రంగా జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలల్లో ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ కు తృతీయ స్థానం దక్కింది. ఈ సందర్భంగా శనివారం ప్రతిభ చూపిన విద్యార్థులను వీసీ టాటా నర్సింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్టార్ భూపతినాయుడు వర్సిటీలో ఘనంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్వీయూ క్యాంపస్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలల్లో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం దక్కించుకుని రూ.27వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలు పొందడం అభినందనీయమన్నారు. తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు జ్ఞాపిక (9వ తరగతి) ధనుష్ కృష్ణ (8వ తరగతి), గగన్ కృష్ణ (8వ తరగతి), వీరి గైడ్ టీచర్ కే రాధమ్మను, ప్రధాన ఉపాధ్యాయురాలు షకీనమ్మను వర్సిటీ అధికారులు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామసభలో భూమి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని సాయబుల పాలెం గ్రామంలో శనివారం వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భం గా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ మూడో విడత కార్యక్రమంలో జరిగిన రీ సర్వే లో 36 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్ర తో భూమి పట్టాదారు పాస్ పుస్తకాలు



పంపిణీ చేయడం జరిగిందన్నారు, టిడిపి సీనియర్ నాయకులు తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రవర్తిస్తాత్మకంగా ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, నోషనల్ ఖాతా, తదితర సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో హరిబాబు, టిడిపి నాయకుడు మస్తాన్ భాష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండేపాటి సత్యనారాయణ చౌదరి మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం



**సూళ్లూరుపేట : మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండే పాటి గంగా ప్రసాద్, సోదరుడు కొండేపాటి సత్యనారాయణ చౌదరి పరమపదించడం పట్ల విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, చౌదరి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం కొండే పాటి గంగా ప్రసాద్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే సత్యనారాయణ చౌదరి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి

**రేణిగుంట మేజర్ :** తూకివాకం గ్రామపంచాయతీ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సూర్య నేటి దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ ఆవిష్కరించారు. శనివారం పంచాయతీ కార్యాలయంలోని సిబ్బంది, సన్నిహితుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా



సూర్య దినపత్రిక ముద్రించిన సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వాస్తవ కథనాలు ప్రచురించడంలో సూర్య దినపత్రిక ముందు ఉండడం అభినందనీయమని అలాగే సూర్య యాజమాన్యానికి పత్రికేయ సిబ్బందికి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెత్త రహిత పంచాయితీగా వెదురుకుప్పం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చెత్త రహిత పంచాయితీగా వెదురుకుప్పం పంచాయతీని తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకున్నట్లు వెదురుకుప్పం పంచాయతీ కార్యదర్శి కోదండరామిరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చెత్త రహిత పంచాయతీగా చేయుటకు పంచాయతీ ప్రజలకు తెలిసే విధంగా దండోరా వేయించారు. పంచాయతీ పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించారు. పేడ దిబ్బలు లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టారు. జనవరి ఐదున గ్రామసభ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ సభలో సుమారు 25 అంశాలకు సంబంధించిన అజెండాను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.

## రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు : ప్రభుత్వ విప్ డా.థామస్

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ అన్నారు శనివారం ముద్దిగుప్పం సచివాలయంలో రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకం పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం మే ల్యాండ్ పూలింగ్ యాక్ట్ రద్దు పైన చేయడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో జగన్ ఫోటోను రైతుల పాస్ బుక్‌లో ముద్రించడంతో పాటు సరిహద్దురాళ్లపైన కూడా ఫోటోలను వేయించుకుని ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారన్నారు ఎన్నికల్లో రైతుల కోరిక మేరకు అధికారంలో వచ్చిన వెంటనే ఈ ల్యాండ్ పోలింగ్ అనే చట్టాన్ని రద్దు చేస్తానని



హామీ ఇచ్చారు దాని ప్రకారంగా ఆ చట్టాన్ని రద్దుచేసి నేడు రైతులకి రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేసి రైతుల పక్షపాతి అయినారని కొనియాడారు అలాగే వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నిరుపేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్ జిల్లా నాయకులు రాజశేఖర్ నాయుడు సాఫ్ట్వేర్ బాలు బాలాజీ నాయుడు భాస్కర్ నాయుడు మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం సింగల్ విండో డైరెక్టర్ నాగరాజు జలంధర్ నాయుడు సూరి రెడ్డి బాబు నాయుడు మారయ్య వెంకటేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ సమీపంలో ఉన్న ఏపి ఎస్.ఆర్టీసి 'డిపో గ్యారేజీలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను జనవరి 1 తేది నుండి 31 వరకు నిర్వహించేందుకు డిపో మేనేజర్ బి 'కళ,ఆధుర్యంలో శుక్రవారం హట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. అనిల్ కుమార్, విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతతో పరివర్తనం ' అనే అంశంపై అవగాహన కల్పించారు.. అంతే కాకుండా వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించకూడదని అదే విధంగా డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్ వినియోగం సరైనది కాదని సూచించారు. అంతే కాకుండా వేగ నియంత్రణ పాటించడంతో పాటు డ్యూటి ఎక్కె ముందు వాహనాల యొక్క భద్రతా పరిశీలన తప్పనిసరిగా చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మెట్ ధరించాల అన్నది భాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిపురం లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**పుత్తూరు మేజర్‌న్యూస్ :** విజయపురం మండలం శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వ



హించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూల దండాలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు వెశీక మరాజు మాట్లాడుతూ శ్రీ అభ్యుదయవాది, సంఘ సంస్కర్త భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, బాలిక విద్యను ప్రోత్సహించిన సావిత్రి బాయి మనందరికీ ఆదర్శప్రాయవన్నారు. ఆదర్శ ఉపాధ్యాయురాలు సూరలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సుజాత లను పేరెంట్స్ కమిటీ సభ్యులు సత్కరించారు. ఉపాధ్యాయులు సురేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## గొల్లపల్లి భూమి విషయంలో టిడిపి నేతల ప్రమేయం లేదు

**– కావాలని దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు.**

**గంగాధర నెల్లూరు మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ పరిధి లోని గొల్లపల్లికి సమీపంలో భూములకు



సంబంధించి కొన్ని మీడియా, పత్రికలలో టిడిపి నేతలు డబ్బులు తీసు కున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయని ఇది సమంజసం కాదని నిజా నిజాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలని మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ అన్నారు. ఈ సందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ కొంతమంది కావాలనే టిడిపి ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు. అనంతరం పెనుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు కృష్ణమ నాయుడు మాట్లాడుతూ భూములకు సంబంధించి తన పాత్ర ఏమాత్రం ఉన్నట్లు సాక్ష్యాలతో తేలినా అందుకు టిడిపి ప్రభుత్వం తీసుకునే చర్యలకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. అనవసరంగా తనపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై న్యాయస్థానం ఆశ్రయించి పరువు నష్టం దావా కేసు వేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ తన తండ్రి తన కుటుంబం టిడిపి సానుభూతిపరులమని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టిడిపి తనకు ఎన్నో అవకాశాలు కల్పించిందని తాను పార్టీకి చెడ్డ పేరు తీసుకువచ్చే ఎలాంటి పనులు తాను చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ నాయుడు, టీడీపీ నేత పురుషోత్తమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రే కాటేశాడు

**– మొదటి భార్య మైనర్ కుమార్తెపై అఘాయిత్యం**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఓ కసాయి తండ్రి కన్న కూతురిపై అఘాయత్యానికి పాల్పడి సభ్య సమాజం తలదించుకునే సంఘటన పెద్దపంజాణి మండలంలో చోటుచేసుకుంది. ఓ కామాంధుడైన తండ్రి వావివరుసలు మరచి అభంశుభం తెలియని స్వంత కుమార్తెపై అత్యాచారంకు ఒడి గట్టాడు. దీన్ని వారించబోయిన తల్లిని కాళ్లతో తన్ని బాలికను లాక్కెళ్లిన ఘటన మండలం పెద్దకాప్పల్లి పంచాయతీ ఎస్టీ కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిసిన మేరకు వివరాలిలా.. ఎస్టీ కాలనీలో కాపురం ఉండే రెడ్డెప్ప కుమారుడు పెద్దప్పకు ఇద్దరు భార్యలు. గురువారం సాయంత్రం అతని పెద్ద భార్య కుమార్తె (12) పెనుగొలకల నుంచి చికెన్ తీసుకుని వస్తున్న సమయంలో పెద్దబండ ప్రాంతంలో కామంతో కళ్లు మూసుకుపోయిన పెద్దప్ప తన కుమార్తెను అడ్డగించి చేయి పట్టుకుని లాక్కెళ్లసాగాడు. ఇది గమనించిన పెద్దప్ప తల్లి పార్వతమ్మ అడ్డుపడి ప్రాదేయపడింది. అయితే పెద్దప్ప తన సొంత తల్లి అయిన పార్వతమ్మ దాడి చేసి కాళ్లతో తన్ని తన కుమార్తెను లాక్కెళ్లిపోయాడన్నారు. పార్వతమ్మ పెద్ద ఎత్తున అరుస్తూ బంధువులను తీసుకువచ్చేందుకై బూరుగుల పల్లి ఎస్టీ కాలనీకి వెళ్లింది. అక్కడ ఆమె తన కుమార్తె భువనేశ్వరి, తన అల్లుడు రమేష్‌ను వెంట పెట్టుకుని పరుగులు తీస్తూ పెద్దబండ ప్రాంతం వద్దకు చేరుకున్నారు. అప్పటికే బాలిక ఏడ్చుకుని వస్తుండగా బాలికను విచారించగా తన తండ్రి చేసిన దారుణాన్ని వివరించింది.. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్వతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వలమనేరు రూరల్ సిఐ పరశురాముడు నిందితుడిపై పోక్సో చట్టం 2012తో పాటు వలు సెక్షన్లతో కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు, అన్నంబాక గ్రామాల్లో రైతులకు పట్టాదార్ పాస్పుస్తకాలు పంపిణీ చేశారు. శనివారం ఉదయం



గ్రామంల్లో నిర్వహించిన గ్రామ సభల్లో తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తూ నూతన పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 22–ఎ, చుక్కలు, ఇనాం భూముల సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మల్లికార్జున, ఆర్ ఐ పూర్ణ తెలుగుదేశం నాయకులు నందకుమార్, వేణుగోపాల్ రెడ్డి(అన్నంబాక) విఆర్ఓ పురంధర్ రజనీష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణమి వేడుకలు



**తవణంపల్లి మేజర్ న్యూస్:** తవణంపల్లి మండలం అరగొండ అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు జరిగింది ఈ సందర్భంగా పౌర్ణమి సందర్భంగా ఉదయం 11 గంటలకు సుదర్శన హోమం నిర్వహించారు భక్తులు విశేషంగా పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు కాలక్షపానికి హరికథ సాంస్కృతి కార్యక్రమాలు భజనలు జరిగింది ఈ కార్యక్రమంలో తుషార్ డు డి ట్రైనింగ్ ఎస్పి తరుణ యాదగిరి వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ మర్యాదలతో పూజలు తీర్థప్రచాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాల భద్రతపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.. తిరుపతి ఎంపీ

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అధికారులను వేధించడం, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులపై బురదజల్లడం పరమావధిగా మారిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విమర్శించారు. టీటీడీ పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని పేర్కొంటూ, దీనికి అనేక ప్రత్యక్ష నిదర్శనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. గత వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన దుర దృష్టకర ఘటనలో కొంతమంది భక్తులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ, ఏడాది గడిచినా ఇప్పటివరకు ఆ నివేదిక వెలువడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శన మన్నారు. అదేవిధంగా తిరుమల, తిరుపతిలో వరుసగా భద్రతా లోపాలు చోటుచేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తమ పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వానికి ఈ భద్రతా లోపాలపై లేఖలు రాశారని, దానికి ప్రతిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, మా లేఖకు వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. ఆలయాల భద్రతపై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన డానికి ఇదే నిదర్శనమని ఎంపీ గురుమూర్తి అన్నారు. ఆలయాల పరి పాలనను పూర్తిగా గాలికి వదిలేయడం వల్లనే నిన్న అర్ధరాత్రి సమయంలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గోవింద రాజ స్వామి ఆలయంలోని నడిమి గోపురం ఎక్కి, పవిత్రమైన కలశాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం, నకిలీ మద్యం విక్రయాలు జరగడం వల్ల ప్రజలు తాగి ఏం చేస్తున్నారో వారికే అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు కారణమైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే పటిష్ట చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తిరుపతి ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.



## శీతాకాల పార్లమెంటు సమావేశాలకు 94శాతం హాజరైన చిత్తూరు ఎంపీ

### ఏడు డిబేట్లలో పాల్గొని,122 ప్రశ్నలకు, సమాధానాలను రాబట్టిన ఎంపీ

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలో మొన్న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు 94శాతం హాజరైయ్యా రు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆదేశాలకు అను గుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసా రు. ఏడు డిబేట్స్లో పాల్గొని,122 ప్రశ్నలకు, సమాధానాలను రాబట్టారు. ముఖ్యంగా హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025, రైల్వేశాఖ కింద గ్రాంట్ నెంబర్ 80కి డిమాండ్, కేంద్ర బడ్జెట్ 2025- 26, బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2024 పై లోక్ సభలో జరిగిన చర్చలో పాల్గొని, ఆయా శాఖ లకు సంబంధించిన మంత్రుల నుంచి సమాధానా లతో పాటు ఫలితాలను రాబట్టారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అలాగే యన్‌హెచ్ఎం కింద మెటర్నిటీ యూనిట్స్ అప్ డేట్స్, ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ పథకంఅమలు, జిల్లా సెషన్స్ కోర్టులు ఏర్పాటు, బిఎంఎస్‌వై కింద మెగా ఫుడ్ పార్క్స్, హోటల్ వయో అభ్యుదయ యోజన కింద వచ్చిన నిధులు ఆంధ్రప్రదేశ్‌కు ఏ మేరకు మంజూర య్యాయో అన్న అంశాలకు సంబంధించిన ప్రశ్నలు వేసిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందనతో పాటు ప్రతి అంశానికి లిఖిత పూర్వకంగా సమాధానాలు కూడా రాబట్టారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రజా ప్రయో జనాల సాధన కోసం లోక్సభలో తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషిని, చిత్తూరు పార్లమెంటు ప్రజలు కొనియాడు తున్నారు.



## ముస్సోరి శిక్షణ రద్దుపరుచుకున్న కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ దృష్ట్యా ఈనెల 5 నుండి 30 తేది వరకు ముస్సోరి లో జరగనున్న ఎంసిటిపి శిక్షణా తరగతులను రద్దు పరచుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఏఎస్ అధికారులకు జనవరి 5 నుండి 30 తేది వరకు ముస్సోరి నందు జరగనున్న శిక్షణా తరగ తులకు హాజరుకావలసి ఉన్నదని, జిల్లాలో జనవరి 10, 11 తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు, నిర్వహణ ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల పర్యటన కారణంగా శిక్షణా తరగతులను రద్దు పరచుకున్నానని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కొండేపాటికి ఎమ్మెల్యే పరామర్శ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్‌కి ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పరామర్శించారు. శనివారం కొండేపాటి సోదరులు సత్యనారాయణ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ కొండేపాటి గంగాప్రసాద్ గృహానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గంగాప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.





## సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలకు ఉద్యమం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తన జీవితాన్ని పణంగా పెట్టి ఎన్నో అవమానాలను భరించిన విద్యను అందించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ప్రిన్సిపల్ టి. నారాయణమ్మ అన్నారు. పద్మావతి డిగ్రీ పీజీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వారందరూ నివాళులర్పించారు. ప్రిన్సిపల్ నారాయణమ్మ మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్.కస్తూరి, డాక్టర్.శోభ, డాక్టర్.అన్నమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాష్యంలో ఘనంగా ఒలంపస్ స్పోర్ట్స్ సాగా



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** న్యూ బాలాజీ కాలనీలోని బాష్యం జెడ్సీఓ క్యాంపస్ నందు ఒలంపస్ స్పోర్ట్స్ సాగా-2026 భాష్యం జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ఐఈఎస్ సాధించిన సాయిగౌతమ్, ఎస్వీయూ సీఐ రామయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, ట్రోఫీలను ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ మానసిక ఉల్లా సానికి, శారీరక ధారుఢ్యానికి క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసర మన్నారు. అకడమిక్ విద్యతో పాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓజి వెంకట నారాయణ మాట్లాడుతూ పిల్లల్లో దేశభక్తి పెంపొందించేలా భాష్యం కృషి చేస్తుందని, ఆ దిశగా విద్య అభ్యసించి భవిష్యత్తులో అవకాశా లను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బాష్యం ప్రిన్సిపాళ్లు దుర్గప్రసాద్, శ్రీనివాసులు, నేతాజీ, ఆంజనేయులు, పెద్ద సంఖ్యలో పలు జిల్లాల నుంచి విచ్చేసి క్రీడాకారులు పాల్గొన్నారు.







## కార్యకర్తలే టీడీపీకి మూల స్తంభాలు.. ఎమ్మెల్యే

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కార్యకర్తలే టిడిపికి మూలస్తంబాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తగా అనుపల్లి పంచాయతీ నూతుకుంటపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి నీ ఎంపిక చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ లో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఐఎం ఈ డైరెక్టర్ చినబాబు, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ తనుకొండ కేసులు నాయుడు, గిరిధర్ రెడ్డి, కొట్టే నరసింహారెడ్డి, ముని రామిరెడ్డి, ఉమాపతి నాయుడు, సిద్దయ్య యాదవ్, ముని చంద్ర నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలిపారు.

# అధికారం అంటే హోదా కాదు.. అండగా నిలబడటం

(మొదటిపేజీ తరువాయి)



సంస్కారవంతమైన రాజకీయం మునిరాజా నాయుడు రాజకీయాల్లోకి వచ్చింది సంపాదన కోసం కాదు.. సేవ అనే సంస్కారం కోసం. 1977 భీకర వరదల్లో సర్వస్వం కోల్పోయి వలస వచ్చిన నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు 'కష్టం' అంటే ఏమిటో పుస్తకాల్లో చదవాల్సిన అవసరం లేదు. వంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి క్రమశిక్షణలో పెరిగిన ఆయన, నేడు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నమ్మకానికి ఒక పటిష్టమైన కోటలా నిలబడ్డారు. తన దగ్గరకు వచ్చే ప్రతి బాధితుడిలోనూ తన కుటుంబాన్నే చూసుకునే నిరాడంబరత ఆయన ప్రత్యేకత.'సుపరిపాలన'లో తొలి అడుగు.. సమస్యల పరిష్కారంలో ముందడుగుకూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలన" కార్యక్రమంలో మునిరాజా నాయుడు నడుస్తుంటే, అ ఒక జన ప్రవాహంలా సాగుతోంది. కేవలం వినతులు తీసుకోవడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అధికారులతో సమీక్షించి తక్షణ పరిష్కారం చూపడం ఆయన శైలి.

**సాధించిన అసాధ్యాలు – అభివృద్ధి మైలురాళ్లు**

**40 ఏళ్ల నాటి సమస్యకు మోక్షం...** గణపతి ఎస్టీ కాలనీలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న స్మశాన వాటిక, రహదారి సమస్యను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించారు. ఆ కాలనీ వాసుల కళ్ళలో కనిపించిన ఆనందమే ఆయనకు అసలైన కిరీటం.

**కన్నీరు తుడిచిన వేళ...** లక్ష్మీపురానికి చెంన పుష్ప అనే పేదమహిళకు సాంకేతిక కారణాలతో ఆగిపోయిన ప్రభుత్వసాయాన్ని, అమరావతి అధికారులతో మాట్లాడి కేవలం రెండు రోజుల్లోనే అందేలా చేసి తన కార్యదక్షతను చాటుకున్నారు. దివ్యాంగులకు అండ: కొత్త కండ్రిగకు చెందిన నీరజన్, మామిడిగుంట ఎస్సీ కాలనీకి చెందిన బాధితులకు స్వయంగా కలెక్టర్‌తో మాట్లాడి 'సదరం' సర్టిఫికెట్లు ఇప్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ప్రగతి పథంలో తొట్టంబేడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహకారంతో మండలంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమయ్యాయి.

**రహదారుల నెట్‌వర్క్...** ఇలగనూరు-పూడి, శివనాథ పాలెం పెండింగ్ రహదారులను పూర్తి చేయడమే కాకుండా, మండలంలో సీసీ రోడ్ల కోసం రూ.3కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తున్నారు.

**అగ్రికల్చర్‌లో ఆదర్శం...** రాష్ట్రంలోనే తొలిసారిగా తొట్టంబేడు మండలంలో డ్రోన్ల సహాయంతో మందుల పిచికారీ చేసే సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తెచ్చారు. రౌతుసూరమాల పంచాయతీని పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారు.

**సంక్షేమ పథకాలు...** చనిపోయిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం, పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను మంజూరు చేయించడం, ఎస్సీ, బీసీ హాస్టల్ భవన నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడం వంటి పనులతో ప్రజలకు చేరువయ్యారు.

**ప్రజలమనిషి.. ప్రగతికివారధి...** ఎక్కడపేదవాడు ఆకలితో ఉంటాడో, ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ మునిరాజా నాయుడు ప్రత్యక్షమవుతారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆశయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఆయన ఒక 'మిసైల్' లా పనిచేస్తున్నారు. అధికారం అనేది అహంకారం చూపడానికి కాదు.. అణగారిన వర్గాల తలరాతలు మార్చడానికి అని ఆయన ప్రతిరోజూ నిరూపిస్తున్నారు. ఒక సామాన్య కార్యకర్త నుండి మండల స్థాయి నాయకుడిగా ఎదిగిన మునిరాజానాయుడు ప్రస్థానం, కష్టపడే తత్వం ఉంటే రాజకీయాల్లో ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తోంది. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అండతో మునిరాజా నాయుడు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.





# సూర్య క్యాలెండరు ఆవిష్కరణ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అక్షర సత్యాలతో, నిత్య నూతన విశ్లేషణాత్మక, పరిశోదాన్మక, సమగ్ర కథనాలను, పాఠకాలోకానికి వేకువ జామునే అందిస్తూ, పత్రిక పోటీ రంగంలో దూసుకుపోతు,ఆశేష ప్రజాదరణ పొంది,పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొంది దినదినాభివృద్ధి చెందిన నేటి దినపత్రిక సూర్య 2026 వ క్యాలెండరు ను ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి శనివారం వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి ఎల్లుమెహన్,వైస్ ఎంపిపి ఇలక సుధారాణి,పునబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి, నాయకులు అశోక్, అర్ధమాల చెంచురామయ్య, సౌటూరు నాగరాజు పాల్గొన్నారు.



# 5న తిరుపతిలో జరగబోయే త్యాగరాజ స్వామి సంగీత మహోత్సవాలకు తరలి రండి

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పిలుపు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ సహకారంతో ఈనెల 5, 6 తేదీలలో తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి వద్ద శ్రీశ్రీశ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి సంగీత మహోత్సవాలు ఘనంగా జరుగుతాయని ఈ కార్యక్రమానికి ప్రజలు, కళాకారులు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పిలుపునిచ్చారు. శనివారం రామచంద్ర పుష్కరిణి వద్ద వాయిద్య కళాకారులతో కలసి ఆయన ఉత్సవ నిర్వహణ సన్నాహక సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 5వ తేదీ సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమయ్యే సంగీత మహోత్సవాలు 6 తేదీ ఉదయం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వాయిద్య కళాకారులు పాల్గొని నాదస్వర కచేరీలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే నగరప్రముఖులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అలాగే కళాకారు లందరికీ భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ నగరంలో ఆధ్యాత్మిక చైతన్యానికి కృషి చేయడం జరుగుతోందని కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కనుక ప్రజలు, కళాకారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో వి.సత్యనారాయణ, ఎం.రామచంద్రయ్య, రాళ్లపాటి కృష్ణారావు గోవింద శెట్టి, అవిలాల మునుస్వామి కృష్ణమూర్తి,అరుణాచలం, శంకర్, పి.కిరణ్ కుమార్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

# ద్రావిడియన్ యూనివర్సిటీ, స్కిల్‌డ్జైర్ మధ్య స్వయం ప్లస్ కింద అవగాహన ఒప్పందం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ద్రావిడియన్ యూనివర్సిటీ, స్వయం ప్లస్‌కు అధీకృత భాగస్వామి అయిన స్కిల్‌డ్జైర్‌తో విద్యార్థులకు ఆన్‌లైన్ మరియు నైపుణ్య ఆధారిత విద్యావకాశాలను విస్తరించే ఉద్దేశంతో అవగాహన ఒప్పందం (ఏంఓయు) కుదుర్చుకుంది. ఈఏంఓయుపై వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.దొరస్వామి, రిజిస్ట్రార్ వి.కిరణ్ కుమార్, అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎం.సి.కేశవ మూర్తి, కోఆర్డినేటర్ డి.మబుని తదితర అధికారులు సమక్షంలో సంతకాలు జరిగాయి. వర్సిటీ ఉపకులపతి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ ఇ పి2020) మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు ఆన్‌లైన్ కార్యక్రమాలు అభ్యసించేందుకు విస్తృత అవకాశాలు లభించనున్నాయని. అలాగే జాతీయ డిజిటల్ లెర్నింగ్ వేదికల ద్వారా మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులలో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందనీ, ఈ భాగస్వామ్యం బోధనఅభ్యాస ప్రక్రియలు, నవోత్తేజం, డిజిటల్ కార్యక్రమాలు వంటి అంశాల్లో నాక్ (నాక్) గుర్తింపు ప్రమాణాలకు అనుకూలంగా ఉండి, యూనివర్సిటీ అకడమిక్ నాణ్యతను, సంస్థాగత పనితీరును మెరుగుపరచడంలో దోహదపడుతుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధమవుతారని, యూనివర్సిటీ అకడమిక్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని యూనివర్సిటీ అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.



# పండుగ వాతావరణంలో మీ భూమి.. మీ హక్కు

(మొదటిపేజీ తరువాయి)



చేయడం జరిగిందని తెలిపారు. రీ సర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోతాయని రైతులకు తమ భూమిపై పూర్తి హక్కులు లభిస్తాయన్నారు. రీ సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగినదని రైతులు తమ భూముల వివరాలు క్షేత్రస్థాయిలో సరి చూసుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు రైతులకు ఎమ్మెల్యే, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలో 217 గ్రామాలలో 26 212 మంది రైతులకు మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాజముద్రతతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నేడు చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామానికి చెంన రైతులకు మొత్తం 113 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకములు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు వారి భూమిపై చట్టబద్ధమైన, స్పష్టమైన హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కొత్త పాసు పుస్తకముల ద్వారా భూమి సర్వే నంబర్లు, విస్తీర్ణం, యజమాని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం జరిగిందని, దీంతో భూ వివాదాలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. పాసు పుస్తకంలో తప్పులు ఉన్నచో రైతులు తిరిగి దరఖాస్తు లేదా రీ సర్వేకి పెట్టుకోవచ్చని తెలియజేశారు. రైతులు అందుబాటులో లేకుండా వారి సమీప బంధువుల ద్వారా కూడా పాసు పుస్తకములు పంపిణీ చేసేలా చూస్తామని తెలిపారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా రైతులకు బ్యాంకు రుణాలు, పంట బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత రెవెన్యూ కార్యాలయాల్లో సవరణ చేయించుకోవాలని రైతులకు సూచించారు. డిఆర్ఓ మాట్లాడుతూ గత ప్రభుత్వం జారీ చేసిన పాత పుస్తకం స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ఈరోజు చంద్రగిరి నియోజకవర్గం నరసింగాపురం గ్రామ రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు యొక్క పాసు పుస్తకంలో వారి యొక్క సర్వే నెంబర్లు పేర్లు అన్ని కూడా క్షుణ్ణంగా ప్రింట్ చేసి ముంద్రచడం జరిగిందన్నారు. రీ సర్వే, పాసు పుస్తకంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎమ్మార్వో, విఆర్వో దృష్టికి రైతులు తీసుకు వెళ్ళొచ్చని తెలిపారు. పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు సులభతర స్థాయిలో రెవెన్యూ సేవలు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి తహసీల్దార్ శివరాం సుబ్బయ్య, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోటలో సావిత్రి పూలే బాయి జయంతి



**కోట మేజర్‌న్యూస్:** పట్టణంలోని రెడ్డి కళ్యాణ మండపంలో శనివారం శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటావా కాడు చిట్టమూరు మండలాలకు చెందిన పలువురు ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లకు సత్కారం అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ రావు, మండల విద్యాశాఖ అధికారి దార మస్తానయ్య హాజరై పలువురుని ఘనంగా సత్కరించారు. ముందుగా సత్యనారాయణ రావు, నెల్లూరు ఆర్టీసీ జనరల్ చైర్మన్ సురేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి జ్యోతి బాయి పూలే కు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి భారత్ ట్రస్ట్ చైర్మన్ కే కోటేశ్వరరావు, టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిల్లు చెంచురామయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, సారంగం రమేష్ బాబు, అంబరీష, విశ్వనాథం వాసు, మల్లాం శ్రీవల్లి, దేవసేన సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పర్రి రమణయ్య , దువ్వూరు మధు రెడ్డి, టిడిపి నాయకులు జలీల్ అహ్మద్ కె మధు యాదవ్, నెల్లూరు మోహన్ రెడ్డి పలగాటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## పంచాంగముల వితరణ



**కోట, మేజర్‌న్యూస్:** పట్టణం లోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సోమేశ్వర స్వామిదేవస్థానంలో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాలకు చెందిన అర్చక, పురోహితులకు శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కొమారి చెంచయ్య, మారుబోయిన రామయ్య, పర్వతాలు కోటయ్య,కొమారి వెంకటరామయ్య ల ఆర్థిక సౌజన్యంతో పంచాంగములు, కాలమానిని, పాకెట్ డైరీలను రాష్ట్ర అర్చక సమాఖ్య నాయకులు ఉదయగిరి వేంకట శేషాచార్యులు, నెల్లూరు జిల్లా పురోహిత సంఘం అధ్యక్షులు మువ్వా ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య దైనందిన జీవితంలో దైవిక,ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ఉపయుక్తమైన పంచాంగములను అందజేయడం ముదావమన్నారు సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ దాతలకు,అతిథులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో పసుపులేటి కిషోర్,అల్లం రమణయ్య,పీవీఎస్ నారాయణరావు,రామిశెట్టి, విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య, నాయుడమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరేశ్వర స్వామి దేవస్థానంలో హిందూ సమ్మేళనం

**తవనం పల్లి, మేజర్‌న్యూస్:** తవనం పల్లి కాలభైరేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం హిందూ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. సిద్ధాంతకర్త గుంతూరు హరి రాజా రెడ్డి హిందువుల యొక్క బాధ్యతలను క్షుణ్ణంగా వివరించారు భక్తి గీతాలతో భగవద్గీతను ప్రతి ఒక్కరూ వినాలని ప్రతిరోజు ఒక్క శ్లోకం వింటే మనకు ఎంతో పుణ్యం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, ఉపాధ్యక్షులు కెవి చంద్రమోహన్, మండల బిజెపి అధ్యక్షులు వల్లేరు రమాదేవి, తవణంపల్లి గ్రామస్తులు, పప్పు శెట్టి చంద్రబాబు, పురుషోత్తం జానకి మురళి వినాయక వేలు రెడ్డప్ప పయనీ వడివేలు శెట్టి దీరాజా, చంద్రబాబు, మిట్టపల్లి రెడ్డప్ప, శరవణకుమార్, హిందువులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** సావిత్రి భాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. శనివారం మండల పరిధిలోని పాలిచెర్ల వారి పాళెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే విద్యారంగం కు ముఖ్యంగా మహిళల విద్య కోసం చేసిన కృషి ని వక్తలు కొనియాడారు.



100 సంవత్సరాల క్రితమే ముందు చూపుతో బాలికల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయులు పూలే దంపతులు అన్నారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, వివక్షత పారదోలేందుకు కృషి చేసిన పూలే దంపతులు ముందుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనసూయతో పాటు మహిళా ఉపాధ్యాయులు లావణ్య, కామేశ్వరి, నాగభూషణమ్మ,విధ్యుల్లత లను ఘనంగా సన్మానించారు. తొమ్మిదవ తరగతి బాలిక స్వప్న సావిత్రి బాయి పూలే వేషధారణలో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాధవయ్య, ప్రజేంద్ర, శ్రీనివాసులు, రవీంద్ర, మధుసూదనరావు, రమణయ్య తోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారతికి సావిత్రిబాయి పూలే అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** చిన్నబజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సి భారతికి సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే దక్షిణాది రాష్ట్రాల ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు వరించింది. ఈ మేరకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, బీ ఎస్ వై రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆమెను 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్‌అనూజ్ వాద్వ, ఏపీ ఎన్సీసీ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అమెకు అభినందనలు తెలిపారు.

## సైనిక్, నవోదయ కోచింగ్ అగ్రగామి విశ్వం : ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షల కోచింగ్లో విశ్వం విద్యాసంస్థ జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోందని ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు. వరదరాజ నగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్లో శనివారం ఈనెల 18వ తేదీన జరగనున్న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్-2026కు సంబంధించిన మాక్ టెస్ట్ బుక్లెట్ ను ఆయన విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్ విశ్వచందన్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్ష అనగానే తల్లిదండ్రులకు, పిల్లలకు గుర్తు వచ్చే కోచింగ్ సెంటర్ కేవలం విశ్వమేనన్నారు. 2025 సైనిక్ స్కూల్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకుతో పాటు మొత్తం 63 సీట్లు, నవోదయ ఫలితాల్లో 81 సీట్లు సాధించి విశ్వం విద్యా సంస్థలు విజయభేరి మోగించాయని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యా సంస్థల్లో విద్యార్థులను సైనిక్, మిలిటరీ స్కూల్, నవోదయ వంటి వివిధ పోటీ పరీక్షలకు సమర్థవంతంగా శిక్షణనిచ్చి, రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించే విధంగా నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్న డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి, డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డిని అభినందించారు. అనంతరం విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలలో సైనిక్ ఫలితాల్లో 66 రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులతో పాటు మొత్తం 967 సీట్లు సాధించి కోచింగ్ రంగంలో రికార్డు సృష్టించామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీ పరీక్షలకు సంబంధించిన మరింత సమాచారం కోసం 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## లూయిస్ బ్రెయిలీ సేవలు చిరస్మరణీయం

**తడ మేజర్ న్యూస్:** దృష్టిలోపం గల వ్యక్తులకు విద్యా ప్రగతికి డాక్టర్లు లూయిస్ బ్రెయిలీ చేసిన సేవలు చిరస్మరణీయమని సూళ్లూరుపేట ఎంఈఓ-1 సునీల అన్నారు.



శనివారం సూళ్లూరుపేట లో ఉన్న భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ1 సునీలా అధ్యక్షత వహించారు.కార్యక్రమం ప్రారంభంలో ఎంఈఓ1 సునీలా డాక్టర్ లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దృష్టిలోపం గల వ్యక్తుల విద్యా ప్రగతికి లూయిస్ బ్రెయిలీ చేసిన సేవలు చిరస్మరణీయమని, బ్రెయిలీ లిపి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి అక్షరజ్ఞానం అందించిందని తెలిపారు. అనంతరం 24 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, 10 మంది దివ్యాంగులకు ఎన్ పి ఆర్ డి సేవా సంస్థ అధ్య క్షురాలు నాదెండ్ల శాంతకుమారి దుప్పట్లను అందజేసి మానవీయతను చాటుకున్నారు. భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు వీ.టి. భార్గవి మా ట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అందుల కోసం రూపొందించిన బ్రెయిలీ లిపి ప్రాముఖ్యతను, అలాగే ఆయన చేసిన కృషి వలన అందుల జీవితాల్లో వచ్చిన మార్పుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్ పిఆర్‌డి సేవా సంస్థ అధ్యక్షురాలు నాదెండ్ల శాంతకుమారి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు సాయి సంధ్య, అలాగే మాజీ సర్పంచ్ తన్నీరు శేషగిరి రావు, సూర్య కుమారి, నక్కా హరిబాబు, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విధేయతకు పట్టం కష్టానికి ఫలితం



**తడ మేజర్‌న్యూస్ :** తడ మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకు తమ సహాయ సహకారాలు అందించిన తడ మండలం కొండూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు దువ్వూరు శ్యాంసుందర్ రెడ్డిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గుర్తించి ఇచ్చిన మెమొంటోను ఎమ్మెల్యే నిలవలు విజయ శ్రీ చేతుల మీదుగా అందజేశారు తెలుగుదేశం పార్టీకి తమ సేవలో అందించినందుకు మెమెంటో రావడం గర్వకారణమని పలువురు టిడిపి నాయకులు ప్రశంసించారు దీంతో దువ్వూరు శ్యాంసుందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



**రేణిగుంట మేజర్‌న్యూస్:** లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రేణిగుంటలో లైన్ కోటేశ్వరరావు, లైన్ నవీన్ కుమార్, లైన్ గురు మోహన్ ల ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్మన్ మక్కిన భాస్కర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ప్రతినిధులు ఎస్. కె. ముబారక్, పురుషోత్తం నాయుడు, రామచంద్ర రెడ్డి, చక్రపాణి చెన్ను పాటి, రేణిగుంట అధ్యక్షులు జూలియన్ రాజు, ప్రధాన కార్యదర్శి రాజేంద్రన్, ట్రెజరర్ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ అరుణ్ పాండ్యన్, గంగారి రమేష్ , ప్రభాకర్, రమేష్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రీ బాయ్ పూలే



**గూడూరు, మేజర్‌న్యూస్:** సామాజిక రుగ్మతలపై సమరభేరి మోగించి స్త్రీ విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి శ్యాం యాదవ్ అన్నారు. శనివారం సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి శ్యాం యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ మినీ గురుకులం, బనిగి సాహెబ్ పేట మహాత్మ జ్యోతిరావు గురుకుల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేకా శివకుమార్ యాదవ్, న్యాయవాది సూరిశెట్టి గోపాలకృష్ణ, వసతి గృహ సంక్షేమ అధికారులు రజని కుమారీ, అంజనీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో...సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పట్టణంలో వివిద వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు కిరణ్,ఈశ్వర్,మూర్తి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న అంబటి రాంబాబు



**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వారిని మాజీ మంత్రి అంబటి రాంబాబు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకుని, వైకుంఠ ద్వారంలో ప్రదక్షిణల చేశారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూడ.స్వామి వారి దర్శన భాగ్యం కలిగిందని, రాష్ట్ర ప్రజలు అందరు బాగుండాలి అని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీల విద్యాభి వృద్ధికి కృషిచేసిన సావిత్రి బాయి పూలే నేటి మహిళకు ఆదర్శ మని ఎస్వి ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్లు ఎం వాణి, ఉష పేర్కొన్నారు. ఎస్ జి ఎస్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిలుగా హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. మహిళలు విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో రాణిస్తున్నారని, ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మాదన్న, అధ్యాపకులు కె ప్రతాప్, శకుంతల, సులోచన రాణి, డాక్టర్ సృజన, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో ఎందరో మహిళలకు విద్య కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే అని ఎస్వియూ విసి ప్రొఫెసర్ తాత నర్సింగరావు తెలిపారు. భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సెనేట్ హాల్‌లోశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి విసి నర్సింగరావు, స్విమ్స్ కార్డియాలజీ ప్రొఫెసర్ వనజాక్షమ్మ, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, సీడీసీ ప్రిన్సిపల్ ఆచార్య సుధారాణి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ సునీత, కో–కన్వీనర్ డాక్టర్ కుసుమ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ దేశంలో మహిళా విద్యకు బీజం వేసిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పూలే సహకారంతో మహిళలకు విద్యను అందించిన తొలి మహిళగా ఆమె చరిత్రలో నిలిచారని తెలిపారు. మహిళా విద్య కోసం ఆమె ఎన్నో అవమానాలు, ఆటుపోట్లను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భాస్కర రెడ్డి, ఆచార్య చంద్రాయుడు విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జీవితం విద్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలేను విద్యార్థినీలు, మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిణి జి.శైలజా అన్నారు. శనివారం మండలంలోని కురుగొండ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు తీపల పూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారిణి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హైస్కూల్లోని కె. విజయలక్ష్మి, ఎస్.కె గుల్షన్, జి. పుల్లమ్మ,మహిళా ఉపాధ్యాయులను మెమొంటోలు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముని రాజా, మస్తానయ్య, బషీర్, కిషోర్, నరేంద్ర, హుస్సేన్,విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గుడిపల్లి మేజర్ న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలోని తమిళ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను అమ్మవారి ఆలయము నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యం. దొరస్వామి రిజిస్టార్ ఆచార్య వి కిరణ్ కుమార్, ఇంజనీర్ రఘుపతి, పరీక్ష విభాగాధిపతి డా. నాగేశ్వరరావు అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పూజా కార్యక్రమం తర్వాత విద్యార్థులు సంక్రాతి సాంప్రదాయ గొబ్బియమ్మల ఆటలు ఆడి అలరించారు.



## పట్టణంలో జనసేన పార్టీలోకి భారీగా చేరిక



**గూడూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీకి చెందిన మహిళలు, యువత జనసేన పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. జనసేన పార్టీ పట్టణ కార్యదర్శి అవినాష్ నాగరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. జనసేన సీనియర్ నాయకులు పేటేటి చందనీల్, పట్టణ అధ్యక్షులు ఇంద్ర వర్ధన్ కుమార్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గూడూరు పట్టణ అధ్యక్షులు, పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి విష్ణు, పట్టణ కార్యదర్శి అవినాష్, బేల్దర్ కాలనీ చెందిన జనసేన నాయకులు నాగరాజు, వెంకీ, శ్యామ్, మోహన్, హరి, బాబీ, ఖాదర్, వీర మహిళలు, విమలమ్మ, ఉషమ్మ, అరుణ, వరలక్ష్మి, మునెమ్మ , గూడూరు నాయకులు చైతన్య కుమార్, రాజశేఖర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్య ప్రతాప్, శివ కృష్ణ, ధనుంజయ్, సతీష్, దినేష్, స్థానిక మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

## విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్:** న్యూస్ స్త్రీల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలో నిర్మించి ఉపాధ్యాయునిగా వారిలో విద్యా విజ్ఞానాన్ని నింపిన విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే అని ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ అన్నారు.సావిత్రిబాయి పూలే 195వ జయంతి పురస్కరించుకుని మహిళా యూనివర్సిటీ సీతమ్మ మార్గంలో నూతనంగా ఆవిష్కరించిన ఆమె విగ్రహానికి నారాయణ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్నే మహిళ విద్య కోసం అన్ని రంగాలలో సమాన హక్కులు పొందాలని, సాధికారత కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. 1848లో తన భర్త జ్యోతిరావు పూలే సహకారాలతో పూణే కేంద్రంగా మహిళా పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధి కోసం దేశమంత మహిళలలో చైతన్యం నింపారన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని నిరూపించిన ఏకైక మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే త్యాగమేనని కొనియాడారు.భౌతికంగా వారు ఇరువురు దూరమైనప్పటికీ వాళ్ల ఆలోచనలు, ఆశయాలు నేటికీ గుర్తు పెట్టుకొని సమాజానికి అందించిన సేవలు ఆదర్శనీయం అన్నారు.

# రైతుల భూ హక్కులకు భరోసా : ఎమ్మెల్యే గురజాల

**- మొగరాలపల్లిలో పట్టా పాస్ పుస్తకాల పంపిణీ**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని మోగరాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వంలో తప్పిదాలతో ఇప్పుడు ప్రభుత్వం చాలా ఇబ్బందిగా ఏర్పడుతుందని తెలిపారు. చంద్రబాబు రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు కాబట్టే రైతు సమస్యలను అర్థం చేసుకొని రైతులకు పెద్ద సమస్య భూ సమస్య కాబట్టి భూ సమస్య లేకుండా చూడాలన్నదే చంద్రబాబు కర్తవ్యం అని ఎమ్మెల్యే తెలిపారు. తహాశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా రైతులకు సంబంధించిన ప్రతి సమస్యను గడువు లోపే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మాజీ జడ్పిటిసి బాలాజీ నాయుడు మాట్లాడుతూ భూమి సమస్య రైతు జీవితానికి ముడిపడి ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతు అభివ ృద్ధే టీడీపీ ధ్యేయమని అన్నారు. పట్టా పాస్ పుస్తకం రైతుకు భరోసా పత్రంలాంటిదని, రైతుల సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పార్టీ నాయకులు క ృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శరత్, జడ్పీ చైర్పర్సన్ ఆముద సింగల్ చైర్మన్ ప్రతాప్ నాయుడు, గుడిపాల ఎంపిటిసి హరిప్రసాద్, ఎంపీడీవో శిరీష, తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్, చందు రెడ్డి, జై చంద్ర నాయుడు, సర్పంచులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొని రైతుల సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే విగ్రహ ఆవిష్కణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎదురుగా శనివారం సావిత్రి బాయి పూలే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు శంకర్ యాదవ్ ఘన నివాళి అర్పించి, ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగామాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే మహిళల విద్య ద్వారానే సమాజం సాధికారత పొందుతుందని ఆమె నమ్మిన స్ఫూర్తిని గౌరవించాలని కోరారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణం లోని ముడెప్ప సర్కిల్ నందు బిసి నాయకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయులు, బాలికల విద్యకు పునాదివేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాము, సిఐ సుబ్బరాయుడు, బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు, పెద్ద మఠం బాబు, టీవీఎస్ ప్రసాద్ ,అరవపల్లి వెంకట్ రెడ్డి ,ఉమా శంకర్ ,శివయ్య ,శీను ,గంగరాజు, చిట్టెమ్మ, ప్రతిమ ,గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని అర్లపాడు,సెట్టిగుంట గ్రామాల నందు రీ సర్వే చేయబడిన రైతులకు రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య చేతుల మీదుగా రైతులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా భూ రికార్డ్ లను డిజిటలైజషన్ చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రిపాజిటరిలో భద్రపరిచే విధానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ, వీఆర్వో సుధాకర్,స్థానిక టీడీపీ నాయకులు పాలచురు సుబ్బరామయ్య,పాలచురు నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.40శివ సన్నిధి లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులుచిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : చిత్తూరు కట్టమంచిలోని ప్రసిద్ధిగాంచిన శివాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి గురజాల ప్రతిమ, కుటుంబ సభ్యులు ఆలయంలో శివుడికి అభిషేకం నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకులు పాల్గొన్నారు.



## సావిత్రీబాయి పూలే స్ఫూర్తిని కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి విద్యా సంస్కరణలు - ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి, బి.సి. సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కూడలిలో సావిత్రీ బాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. ఎంపీతో పాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీషా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రసంగిస్తూ, మహిళల సాధికారత, అందరికీ విద్య అనే మహోన్నత లక్ష్యాలతో సావిత్రీబాయి పూలే సుమారు 200 సంవత్సరాల క్రితమే అనేక సామాజిక అవరోధాలను ఎదుర్కొంటూ పోరాటం చేశారని గుర్తు చేశారు. మూఢనమ్మకాలతో నిండిన అప్పటి సమాజంలో మహిళలకు చదువు నేర్పేందుకు ఆమె చేసిన త్యాగం, జ్యోతిరావ్ పూలేతో కలిసి ముందుకు తీసుకెళ్లిన ఆశయాలు నేటి తరాలకు సూర్తిగా నిలుస్తాయని అన్నారు. మహిళల విద్య కోసం ఆమె కోరుకున్న ఆశయాలకు ప్రతీకగా మహిళా విశ్వవిద్యాలయం ముందు ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.



## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం



**కుప్పం, మేజర్‌న్యూస్:** సావిత్రి బాయి పూలే 195 వ జయంతి సందరరేగా కుప్పం పట్టణ అంబేద్కర్ సర్కిల్, శాంతిపురం అంబేద్కర్ సర్కిల్‌లో తొలి చదువుల తల్లి, భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి, బహుజన సేన చిత్తూరు జిల్లా , కుప్పం నియోజకవర్గం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ మాట్లాడుతూ మహిళలు విద్యా రంగంలోను అన్ని రంగాలలో సమాన హక్కులు అవకాశాలు కల్పించాలని సావిత్రిబాయి పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ ఎం శివకుమార్, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్,అధికార ప్రతినిధి వేణు,శాంతిపురం మండల అధ్యక్షులు జై చంద్ర, అధికార ప్రతినిధి మంజునాథ్, యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు,బహుజన సేన నాయకులు గోపి, తుమ్మసి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం ప్రత్యేక పూజలుతో పాటు క్షీరాభిషేకం నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలుతో పాటు అభిషేకం పూజలు చేశారు.భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.



## కబడ్డీ పోటీల్లో మెట్టు విద్యార్థులు మొదటి స్థానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మ్యాజిక్ బస్సు సంస్థ ఆధ్వర్యంలో చిట్టమూరు బ్లాక్‌స్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీల్లో మండలంలోని మెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరచి బాలురు మొదటి స్థానంలో, బాలికలు మూడవ స్థానంలో నిలిచారు. శనివారం అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన కబడ్డీ పోటీలలో మండలంలోని మల్లాం, చిట్టమూరు, ఆరూరు, మొలకలపూడి, గుణపాడు, ఈశ్వరవాక, మెట్టు, ఆరవపాలెం, యాకసిరి తొమ్మిది ఉన్నత పాఠశాలలకు చెందిన బాల, బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. ఆయా పాఠశాలల బాలుర మధ్య ఆసక్తికరంగా జరిగిన కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి మెట్టు పాఠశాల బాలురు మొదటి స్థానంలో నిలిచారు. కబడ్డీ బాలికల విభాగంలో సైతం మండలంలో మెట్టు విద్యార్థినులు మూడో స్థానం దక్కించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, పీఈటి రాధయ్య, ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## టీటీడీ ఆధ్వర్యంలో కొండగట్టులో అభివృద్ధి పనులు టీటీడీ ఛైర్మెన్





**తిరుమల, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని టిటిడి ఛైర్మెన్ బీఆర్.నాయుడు తెలిపారు. కొండగట్టులో ఆలయఅభివృద్ధి పనులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, టిటిడి ఛైర్మెన్ బీఆర్.నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ కొండగట్టులో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ టిటిడిని కోరడంతో, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. తదుపరి టిటిడిబోర్డు సమావేశంలో ఆలయఅభివృద్ధి పనులకు రూ.35.19కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం టిటిడి నిధులతో 96 గదులతో కూడిన ధర్మశాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ కొండగట్టు ఆలయ అభివృద్ధి పనులకు రూ.35.19 కోట్లు కేటాయించిన టిటిడి పాలక మండలి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టిటిడి ఛైర్మెన్ బీఆర్.నాయుడును కోరామని, సీఎం చంద్రబాబు సూచనలతో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడంపై అభినందనలు తెలియజేశారు. అంతకుముందు కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, టిటిడి ఛైర్మెన్ బీఆర్.నాయుడు చేరుకోగానే తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను అందించారు.



## గంగమ్మ గుడిలో వైభవంగా చండీ హోమం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో శుక్రవారం వేద పండితులు, అర్చకులు చండీ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు సతీమణి సత్యవతి, ప్రముఖ సినీ నిర్మాత ఎన్వి ప్రసాద్, ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఈఓ జయకుమార్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చండీ హోమం అనంతరం భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ, జాకెట్, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## వైభవంగా ఆరుద్ర నక్షత్రం పూజలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఆరుద్ర నక్షత్రం శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన నక్షత్రం అని, ఈ రోజున శివుడు నటరాజు రూపంలో దర్శనమి స్తాడని నమ్మకం దీనిలో భాగంగా మండల కేంద్రమైన పెనుమూరులోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం వైభవంగా ఆరుద్రనక్షత్రం పూజలు ఘనంగా చేపట్టారు. సుప్రభాతసేవ నుండి ఆలయ ప్రధాన అర్చకులు తారకరామ శర్మ, శివరామశర్మల వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ మూలవిరాట్ కమలాంబికా దేవి సమేత రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆరుద్ర నక్షత్ర పూజలకు ఉభయదారులుగా పెనుమూరులోని అన్నం ప్రకాష్, చందన్ కుటుంబసభ్యులు స్వామివారికి అర్చనలు, అభిషేకలను చేపట్టారు. ఈ పూజలు చేయడం వల్ల సకలదోషాలు తొలగిపోయి. సుఖ, సంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం.



అర్చకులు మాట్లాడుతూ ఇక విశేషమైన రోజుల్లో స్వామివారిని ఇలా పూజించడం వలన ఆయన చూపే అనుగ్రహం కూడా అశేషంగానే వుంటుంది. అలాంటి విశేషమైన రోజుల్లో ఒకటిగా పుష్య మాసంలో వచ్చే 'ఆరుద్ర నక్షత్రం' కనిపిస్తుంది. ఆరుద్ర నక్షత్రం రోజున స్వామివారికి జరిపే ప్రత్యేక ఉత్సవమే 'ఆరుద్రోత్సవంగా చెప్పబడుతోంది. భక్తులకు వివరించారు. అనంతరం కమలాంబికా దేవి సమేత రామలింగేశ్వరస్వామిని ప్రత్యేక పూలతో అలంకరించి పుష్ప పల్లకిపై పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, పెనుమూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.3కోట్లు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టిటిడికి చెందిన పలు ట్రస్ట్‌లకు రూ.3 కోట్లు విరాళాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ అందించారు. ఈ మేరకు రూ.3కోట్ల విరాళం డిడిని శనివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనంలోని ఈఓ ఛాంబర్‌లో ఈఓ అనిల్ కుమార్ సింఘాల్‌కు దాత అందజేశారు. టిటిడిలోని పలు ట్రస్ట్‌లకు రూ.3కోట్లు విరాళం అందించడంపై దాతను టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ అభినందించారు.



## వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి జన్మ నక్షత్రం పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ఆరుద్రనక్షత్రం అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి జన్మనక్షత్రం సందర్భంగా పలు రకాలు అభిషేకాలు నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి క్షేత్రం నందు మహాశివుని జన్మ నక్షత్రం ఆరుద్ర సందర్భంగా దేవస్థానంలో ఉన్న శ్రీ శివగామి సమేత శ్రీ నటరాజ స్వామికి పలు రకాలు విశేష అభిషేకాలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, దేవస్థానం కార్యనిర్వణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఈఓ కృష్ణారెడ్డి దంపతులు పాలకమండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మీనారాయణ |
| --- | --- |
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |